క్లుప్తంగా

మండల ఏర్పాటుపై మాట తప్పిన ప్రభుత్వం



మాట్లాడుతున్న నాయకులు

రామాయంపేట(మెదక్): మండలంలోని వనదుర్గా ఏడుపాయల పేరిట కొత్త మండల ఏర్పాటు విషయమై ప్రభుత్వం మాట తప్పిందని పాపన్నపేట మండలం నాగ్సాన్‌పల్లి మాజీ సర్పంచ్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ నర్సింలు, కొత్తపల్లి సహకార సంఘం మాజీ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆరోపించారు. గురువారం వారు రామాయంపేటలో విలేకరులతో మాట్లాడారు. గతేడాది క్రితమే కొత్త మండలం మంజూరైనట్టు అధికార పార్టీ నాయకులు ప్రకటించడాన్ని వారు గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకొని వనదుర్గ ఏడుపాయల మండలం ఏర్పాటు చేయాలని కోరారు.

భూ పట్టా అందజేత



భూమి పట్టాను అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రమైన కౌడిపల్లిలో గురువారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముట్రాజ్‌పల్లి సింగమర్రి తండాకు చెందిన జర్పుల జమునకు 58 జీఓ ప్రకారం మంజూరైన భూమి రిజిస్ట్రేషన్ పట్టాను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కమలాద్రి, ఎంపీపీ రాజునాయక్, డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సారా రామాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నోట్‌బుక్‌ల పంపిణీ



విద్యార్థులకు నోట్‌బుక్‌లు పంపిణీ చేస్తున్న శంకరయ్య

మెదక్‌జోన్: హవేళీఘనపూర్ మండల పరిధిలోని సర్దన బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో జిల్లా అధికారి శంకరయ్య విద్యార్థులకు నోట్‌బుక్‌లు, దుస్తులను గురువారం అందజేశారు. అనంతరం విద్యార్థులకు వసతుల కల్పన, విద్యాబోధన గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి నాగరాజు, హాస్టల్ వార్డెన్ ఉమ, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి



సభ్యత్వ నమోదు చేస్తున్న నాయకులు

చేగుంట(తూప్రాన్): పాఠశాలల్లో సమస్యలు వెంటనే పరిష్కరించాలని తపస్ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు రావుల వెంకటేశం అన్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్, అనంతసాగర్, బోనాల్, పులిమామిడి పాఠశాలల్లో గురువారం తపస్ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 317 జీఓతో ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని.. పీఈటీల పోస్టుల మంజూరుతో పాటు స్కావెంజర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చక్రవర్తి, రేఖ, అంజనేయులు, అర్చన, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంస్కృతిని భావితరాలకు అందించాలి



నియామకపత్రం అందజేస్తున్న మల్లారెడ్డి

రామాయంపేట(మెదక్): తెలంగాణ భాష, సంస్కృతి, కళల ఔన్నత్యాన్ని భావి తరాలకు అందించే దిశగా తెరావే కృషి చేస్తుందని తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి పేర్కొన్నారు. గురువారం రాత్రి రామాయంపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని జిల్లాల కమిటీలను ఏర్పాటుచేసి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా రమేశ్‌బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా తిరుపతి, ఉపాధ్యక్షులుగా భిక్షపతి, కిషన్, జిల్లా కార్యదర్శులుగా మల్లేశం, శివమల్లుతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

రేషన్.. పరేషాన్



చిన్నశంకరంపేటలో తెరుచుకోని రేషన్ దుకాణం

చిన్నశంకరంపేట(మెదక్): ప్రతి నెల 1వ తేదీ వరకు బియ్యం రేషన్ షాపులకు చేరుకుని 5 నుంచి 15వ తేదీ వరకు ప్రజలకు పంపిణీ కావాలి. కాని చిన్నశంకరంపేట మండలంలో నేటికీ బియ్యం దుకాణాలకు చేరుకోలేదు. ఫలితంగా రేషన్ బియ్యంపైన అధారపడే పేదలు ఇబ్బంది పడుతున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని మడూర్, ఖాజాపూర్, రుద్రారం, చందంపేట, గవ్వలపల్లి, తదితర గ్రామాలకు ఇప్పటివరకు రేషన్ బియ్యం చేరుకోలేదు. 13వ తేదీ వచ్చినా రేషన్ బియ్యం జాడ కనిపించడం లేదు. గోదాములో బియ్యం నిల్వలు లేకపోవడంతో గ్రామాలకు చేరుకోలేదని సమాచారం. అధికారులు స్పందించి వెంటనే గ్రామాలకు రేషన్ బియ్యం అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈవిషయంపై రేషన్ డీలర్ల సంఘం మండల ఉపాధ్యక్షుడు బాలయ్య మాట్లాడుతూ.. ప్రతి నెల రేషన్ బియ్యం కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. పేద ప్రజలు బియ్యం వచ్చాయా అంటూ తిరిగి పోతున్నారు. గ్రామాల్లో సరైన సమయానికి తామే తీసుకురావడం లేదని కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి వినియోగదారులకు రేషన్ బియ్యం పంపిణీకి చర్యలు చేపట్టాలి.



అల్లాదుర్గంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట గురువారం మండల బీఆర్ఎస్ నాయకులు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దశరథ్, అంజయ్య, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో సబ్‌స్టేషన్ల ఎదుట బీఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్, నాయకులు సిద్దయ్య, సలీం, సాయిలు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



కొల్చారం: సమ్మెకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

కొల్చారం(నర్సాపూర్): డిమాండ్ల సాధన కోసం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. సమ్మెలో భాగంగా కార్మికులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. సమ్మెకు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి మద్దతు తెలిపారు. కార్మికులకు మద్దతుగా ఉద్యమం చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేశంగౌడ్, నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రియాజ్ అలీ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గోవర్ధన్, పైతర సర్పంచ్ ఎల్లేష్, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్‌రెడ్డి, రంగంపేట పీఏసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్‌రెడ్డి, నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గురువారం పంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగింది. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రమైన కౌడిపల్లిలో గురువారం పంచాయతీ కార్మికులు సమ్మెను కొనసాగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు ఎల్లం, ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో పంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగింది. ఈసందర్భంగా జిల్లా పంచాయతీ కార్మికుల కార్యదర్శి ఆసిఫ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.

హరితహారం చెట్ల నరికివేత



చెట్లను చూపిస్తున్న గ్రామస్తులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని కొత్తపేట గ్రామ ప్రధాన రహదారికి ఇరువైపులా హరితహారంలో భాగంగా గతంలో మొక్కలు నాటారు. ప్రస్తుతం అవి వృక్షాలుగా మారాయి. గ్రామ పరిధిలో సోలార్ పరిశ్రమ నుంచి ఉత్పత్తి అయిన విద్యుత్‌ను గ్రామ శివారులో ఉన్న సబ్‌స్టేషన్‌కు వచ్చేలా లైన్ ఏర్పాటు చేశారు. విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగులుతున్నాయని సంబంధిత సోలార్ పరిశ్రమ నిర్వాహకులు గురువారం చెట్లను నరికివేశారు. గతంలో కూడా విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నాయని కొన్ని చెట్లను తొలగించారని గ్రామస్తులు వాపోయారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శికి చెప్పినా పట్టించుకోలేదని ఆరోపించారు. మరోసారి ఎలాంటి అనుమతి లేకుండా చెట్లను నరికివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఇదే విషయమై ఎంపీఓ తిరుపతిరెడ్డిని వివరణ కోరగా రోడ్డుకు ఇరువైపులా పెంచిన చెట్లను నరికివేసిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యుత్ తీగలకు వృక్షాలు అడ్డుగా ఉంటే కొమ్మలు తొలగించాలి గాని చెట్లను నేలమట్టం చేయడం సరికాదని అన్నారు.

బాలల హక్కులకు భంగం కలిగించొద్దు



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

కొల్చారం(నర్సాపూర్): రాజ్యాంగం ద్వారా బాలలకు కల్పించిన హక్కులకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కైలాస్ సత్యార్థి ఫౌండేషన్ మండల సోషల్ మొబిలైజర్ సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని రంగంపేట ఉన్నత పాఠశాలలో అక్కడి విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఖాజా అలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బోనాలతో మహిళలు

వైభవంగా బోనాలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని అజ్జమర్రిలో ఆషాఢమాసం సందర్భంగా పోచమ్మతల్లికి గురువారం బోనాలు సమర్పించారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలతో పాటు యువకుల నృత్యాలు అలరించాయి.

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని చిన్నగొట్టిముక్కలో గురువారం బోనాలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, సర్పంచ్ బాలమణి నరేందర్, ఎంపీటీసీ దశరథ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ భిక్షపతిరావు, బీఆర్ఎస్ నాయకులు బండారి గంగాధర్, వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.



చిన్నగొట్టిముక్కలో..

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



శీలాంపల్లిలో చెక్కును అందజేస్తున్న సునీతారెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): సీఎంఆర్ఎఫ్ నిరుపేదల పాలిట వరంగా మారిందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ముట్రాజ్‌పల్లికి పలువురికి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుంజరి ప్రవీణ్‌కుమార్, మనోహర్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని రామాయిపల్లికి చెందిన నూనె చిన్న చంద్రయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 20 వేలు మంజూరు కాగా సునీతారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేయాలని సర్పంచ్ నారాయణకు అందజేశారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని చందాయిపేటలో ఆనందాస్ సాత్విక్‌కు రూ. 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబీకులకు సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ అందించారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని శీలాంపల్లిలో గంగారం గ్రామానికి చెందిన లక్ష్మయ్యకు మంజూరైన రూ. 38 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును సునీతారెడ్డి అందజేశారు. అలాగే అనారోగ్యంతో మృతి చెందిన చప్పిడి నర్సింహారెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ వినోదరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆశోక్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో పురుగులు

అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రమైన అల్లాదుర్గం బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనంలో పురుగులు వచ్చాయని విద్యార్థులు తెలిపారు. పురుగులు, ముక్కిన అన్నం తినలేక అర్ధాకలితో అలమటిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై హెచ్‌ఎం రవికుమార్‌ను వివరణ కోరగా మధ్యాహ్న భోజనంలో పురుగులు వచ్చిన మాట వాస్తవమేనన్నారు. పెద్దశంకరంపేట గోదాం ఇన్‌చార్జి పురుగుల బియ్యం సరఫరా చేస్తున్నారని చెప్పారు. నాణ్యతలేని పురుగుల బియ్యం సరఫరా చేస్తున్న పెద్దశంకరంపేట గోదాం ఇన్‌చార్జిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

‘విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయండి’

చిన్నశంకరంపేట(మెదక్): ఈనెల 18న జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాములు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం కోరారు. గురువారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, డాక్టర్ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు ఎర్కగంటి కిష్టయ్య పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): ఈనెల 18న మెదక్ పట్టణంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ జయప్రదం చేయాలని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు ముకల జయరాములు, జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు మెట్టు గంగారాం అన్నారు. గురువారం మండల కేంద్రంలో విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల పద్మశాలి అధ్యక్షుడు పోల జనార్ధన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి



కౌడిపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఈఓలు

కౌడిపల్లి(నర్సాపూర్)/ చిలప్‌చెడ్(నర్సాపూర్): అర్హులైన ప్రతి ఒక్కరూ రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓలు దివ్యశ్రీ, సృజన, రాజశేఖర్‌గౌడ్ అన్నారు. గురువారం కౌడిపల్లిలో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు, గతంలో రైతు బీమా చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే చిలప్‌చెడ్ రైతు వేదికలో పలువురు రైతుల నుంచి రైతుబీమా దరఖాస్తులను ఏఈఓ భూపాల్ స్వీకరించారు.

గురుకులంను సందర్శించిన డీఎస్ఓ



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎస్ఓ శ్రీనివాస్

సాక్షి ఎఫెక్ట్

తూప్రాన్: పట్టణ సమీపంలో బాలుర గురుకులంలో విద్యార్థులకు నాసిరకం భోజనం పెడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన చేపట్టిన నేపథ్యంలో గురువారం జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ సందర్శించారు. ఈనెల 10న ‘సాక్షి’లో ‘గురుకులంలో నాసిరకం భోజనం’ కథనం ప్రచురితం అయిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా విద్యార్థులకు వండిన భోజనంను పరిశీలించారు. వంట విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్‌కు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ జ్ఞానజ్యోతి, సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు**

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలోని గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఎంపీసీ, ఎంఎస్‌సీఎస్, ఎంజెడ్‌సీ గ్రూపుల్లో ఎస్సీ కేటగిరి కింద స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ శిరీష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 8099735050 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

◆ **ఉపాధ్యాయులను నియమించాలి**

రేగోడ్(మెదక్): మండలంలోని సిందోల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని ఏడో వార్డు సభ్యుడు ముఖీమ్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పాఠశాలను సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు.

◆ **109వ రోజుకు చేరిన దీక్షలు**



రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రామాయంపేటలో కొనసాగుతున్న దీక్షలు గురువారం నాటికి 109వ రోజుకు చేరుకున్నాయి. అఖిలపక్షం ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగుతున్నాయి. దీక్షలకు యువజన, వ్యాపార, కులసంఘాల వారు తమ మద్దతు ప్రకటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకొని డివిజన్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.

◆ **ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి**

నర్సాపూర్: రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ గురువారం డిమాండ్ చేశారు. ఈనెల 27న మెదక్‌లో జరిగే రథయాత్ర, ఆగస్టు 12న హైదరాబాద్‌లో జరిగే బహిరంగ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎల్లయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

◆ **నూతన కమిటీ ఎన్నిక**

మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులో ఐలా నూతన పరిశ్రమల వాడలో ఏర్పాటవుతున్న యజమానులు నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండ శ్రవణ్, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, పాపిరెడ్డి, తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పరిశ్రమ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

◆ **కస్తూర్బా విద్యార్థులకు వైద్య పరీక్షలు**

పెద్దశంకరంపేట(మెదక్): పేటలోని కస్తూర్బా విద్యార్థులకు గురువారం వైద్యాధికారిణి వేదశ్రీ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాణి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

◆ **సునీతారెడ్డి పూజలు**

నర్సాపూర్: నర్సాపూర్‌లో బోనాల పండగను పురస్కరించుకుని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయాల కమిటీ ప్రతినిధులు సునీతారెడ్డిని సన్మానించారు.

చెక్కు అందజేత



టేక్మాల్(మెదక్): మండలంలోని బర్దిపూర్ గ్రామానికి చెందిన చెవుల శంకరయ్యకు రూ. 50 వేలు, చెవుల శ్రీనివాస్‌కు రూ. 37 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ముదియాడ శ్రీశైలం గురువారం వారికి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.